నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
22 నవంబర్ 2023
పేజీలు 8

### రగ్బీ విజేత సౌతాఫ్రికా

రగ్బీ ప్రపంచకప్‌ను సౌతాఫ్రికా జట్టు గెలుచుకుంది. పారిస్‌లో అక్టోబర్ 29న జరిగిన ఫైనల్లో సౌతాఫ్రికా 12–11తో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. న్యూజిలాండ్ కెప్టెన్ సామ్ కేన్ ఫైనల్లో రెడ్‌కార్డ్‌కు గురైన తొలి ప్లేయర్‌గా నిలిచాడు. మూడో స్థానంలో ఇంగ్లండ్ నిలిచింది. రగ్బీ ప్రపంచ కప్‌ను సౌతాఫ్రికా గెలవడం ఇది నాలుగోసారి. రగ్బీని మొదటిసారిగా 1987లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించాయి.

# జాతీయ క్రీడలు–2023

## 37వ నేషనల్ గేమ్స్

- దేశవాళి ఒలింపిక్స్‌గా భావించే జాతీయ క్రీడలు అవిభాజ్య భారత్‌లో 1924లో లాహోర్‌లో తొలిసారిగా నిర్వహించారు. ఆ ఏడాది పారిస్ ఒలింపిక్స్‌కు అథ్లెట్లను ఎంపిక చేయడం కోసం 'ఇండియన్ ఒలింపిక్ క్రీడలు' అనే పేరుతో వీటిని మొదలు పెట్టారు. రెండేండ్లకోసారి వీటిని నిర్వహిస్తారు.
- 1940లో జాతీయ క్రీడలుగా పేరు మార్చారు. 1985 నుంచి ఒలింపిక్ ఫార్మాట్లలో క్రీడలు నిర్వహించడం ప్రారంభించారు. కొన్ని సందర్భాల్లో మినహాయిస్తే ప్రతి రెండేండ్లకోసారి ఈ క్రీడలు జరిగాయి. 1979, 2002లో హైదరాబాద్ జాతీయ క్రీడలు నిర్వహించారు.
- ఈ క్రీడలను ప్రస్తుతం ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహిస్తుంది. క్రీడల ద్వారా ఐక్యతను చాటుకోవాలనేది జాతీయ క్రీడల నినాదం. దేశంలోని అత్యుత్తమ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ఈ క్రీడల ఉద్దేశం.
- ఈ క్రీడల్లో 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు, సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు పాల్గొంటాయి. 36వ జాతీయ క్రీడలను గోవాలో నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల రెండుసార్లు వాయిదా పడింది. 2023లో 37వ జాతీయ క్రీడలను తొలిసారిగా గోవాలో నిర్వహించారు. గోవాలోని ఐదు ప్రధాన నగరాల్లో రెండేసి ప్రదేశాల చొప్పున మొత్తం 10 ప్రాంతాల్లో జరిగాయి.
- మపుసా, మార్గావ్, పంజిమ్, పోండా, వాస్కో ఈ క్రీడల కోసం క్రీడా నగరాలుగా మారాయి. సైక్లింగ్ (ట్రాక్), గోల్ఫ్ ఈవెంట్లు ఢిల్లీలో జరిగాయి. రెండేండ్ల క్రితం కొవిడ్–19 కారణంగా వాయిదాపడటంతో 36వ జాతీయ క్రీడలు గుజరాత్‌కు కేటాయించారు.
- జాతీయ క్రీడల ప్రారంభం కంటే ముందుగా వెయిట్‌లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, నెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, బాస్కెట్‌బాల్ క్రీడాంశాల్లో పోటీలు మొదలయ్యాయి.
- ఈ జాతీయ క్రీడల్లో మల్లఖంబ, కలరియపట్టు, గట్కా, లగోరి, యోగా, ఖోఖో, కబడ్డీ వంటి దేశీయ క్రీడలను నిర్వహించారు.

**వివరాలు**

వేదిక– గోవాలోని మార్గోవా
ప్రారంభకులు– ప్రధాని నరేంద్ర మోదీ
ప్రారంభ వేదిక– జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం
నిర్వహణ– అక్టోబర్ 26 నుంచి నవంబర్ 9 వరకు
భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షులు – పీటీ ఉష



పాల్గొన్న అథ్లెట్లు– 10 వేల మందికి పైగా
వేదికలు– 28 పాల్గొన్న జట్లు– 37
క్రీడాంశాలు– 43

- **తెలుగు రాష్ట్రాలు–** తెలంగాణ నుంచి 303 మంది, ఏపీ నుంచి 197 మంది క్రీడాకారులు పాల్గొన్నారు
- క్రీడల మస్కట్– 'మోగా'. అంటే ఇండియన్ బైసన్. కొంకణి భాషలో దీని అర్థం ప్రేమ అని. క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడలపై అభిరుచిని పెంచుకోవడానికి, నైపుణ్య ప్రదర్శనకు స్వరూపంగా పని చేస్తుంది.
- నినాదం– గెట్ సెట్ గోవా
- ముగింపు వేడుకల ముఖ్య అతిథి– జగ్‌దీప్ ధన్‌ఖడ్ (ఉపరాష్ట్రపతి)
- క్రీడా జ్యోతిని భారత హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, విండ్ సర్ఫర్ కాత్యా ఇడా ప్రధాని మోదీకి అందించారు.
- గోవా సీఎం ప్రమోద్ సావంత్, జాతీయ హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పాల్గొన్నారు.
- ఈ గేమ్స్ మార్చ్‌ఫాస్ట్‌లో తెలంగాణ పతాకధారిగా 'పుష్ప సెంథిల్ కుమార్ (బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి)', ఏపీ పతాకధారిగా 'గురునాయుడు (వెయిట్‌లిఫ్టర్)' వ్యవహరించారు.



**తెలంగాణ క్రీడాకారులు**

- బ్యాడ్మింటన్ పురుషుల వ్యక్తిగత విభాగంలో షట్లర్ తరుణ్ 21–15, 16–21, 21–15తో సౌరభ్ వర్మ (మధ్యప్రదేశ్)పై గెలిచి స్వర్ణం సాధించాడు.
- బాస్కెట్‌బాల్ టీం ఈవెంట్‌లో పుష్ప, ప్రియాంక, అంబురాసి, గులాబ్ షా తదితరులతో కూడిన తెలంగాణ జట్టు 21–17తో ఢిల్లీపై గెలిచి స్వర్ణం సాధించింది.
- మహిళల ఆర్చరీ కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో తణిపర్తి చికిత (పెద్దపల్లి జిల్లా, సుల్తానాపూర్ గ్రామం) 143–142తో ప్రియా గుర్జర్ (రాజస్థాన్)పై విజయం సాధించి స్వర్ణాన్ని గెలుచుకుంది.
- సెయిలింగ్ బాలుర ఐఎల్‌సీఏ–4లో విశ్వనాథ్ స్వర్ణం సాధించాడు.
- బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో బొక్కా నవనీత్–కే మనీషా జంట రజతం సాధించింది.
- మహిళల స్విమ్మింగ్ 200 మీ. బటర్‌ఫ్లై ఈవెంట్‌లో వ్రితి అగర్వాల్ కాంస్యం గెలుచుకుంది. 400 మీ. బటర్ ఫ్లైలో రజతం సాధించింది.

**ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు**

- మహిళల 4X100 మీ. రిలేలో చెలిమి ప్రత్యూష, భవానీ యాదవ్, మధుకావ్య, జ్యోతి యర్రాజి బృందం 45.61 సెకన్లలో విజేతగా నిలిచి స్వర్ణం సాధించింది.
- బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో షేక్ గౌస్–పూజ జోడీ తెలంగాణ జోడీ నవనీత్–కే మనీషాపై విజయం సాధించి స్వర్ణం గెలుచుకుంది.
- 555 స్వర్ణాలు, 546 రజతాలు, 779 కాంస్యాలతో మొత్తం అందించిన పతకాలు 1880.
- ఈ జాతీయ క్రీడల్లో స్వర్ణ పతక విజేతకు రూ.3 లక్షలు, రజత విజేతకు రూ.2 లక్షలు, కాంస్య పతక విజేతకు రూ.లక్ష చొప్పున నగదును స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గోవా అందజేసింది.
- ఈ క్రీడల్లో మహారాష్ట్ర 1994 తర్వాత తొలిసారి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. ఓవరాల్ చాంపియన్ హోదాలో మహారాష్ట్ర రాజాభళీంద్ర సింగ్ ట్రోఫీని సొంతం చేసుకుంది.
- గువాహటిలో జరిగిన జాతీయ క్రీడల్లో 2007 నుంచి (16 సంవత్సరాల పాటు) అగ్రస్థానంలో నిలిచిన సర్వీసెస్ జట్టు 2023 క్రీడల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది.
- శ్రీహరి నటరాజ్ (కర్ణాటక స్విమ్మర్) 8 స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం సాధించి ఉత్తమ పురుష అథ్లెట్‌గా ఎంపికయ్యాడు.
- సంయుక్త ప్రసేన్ కాలే (మహారాష్ట్ర–జిమ్నాస్ట్), ప్రణతి నాయక్ (ఒడిశా–జిమ్నాస్ట్) లు స్వర్ణాలు 4, ఒక రజతంతో ఉత్తమ మహిళా అథ్లెట్లుగా ఎంపికయ్యారు.
- 38వ జాతీయ క్రీడలు ఉత్తరాఖండ్‌లో నిర్వహించనున్నారు.

**పతకాల పట్టిక**

| ర్యాంక్ | రాష్ట్రం | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1) | మహారాష్ట్ర | 80 | 69 | 79 | 228 |
| 2) | సర్వీసెస్ | 66 | 27 | 33 | 126 |
| 3) | హర్యానా | 62 | 55 | 75 | 192 |
| 4) | మధ్యప్రదేశ్ | 37 | 36 | 39 | 112 |
| 5) | కేరళ | 36 | 24 | 27 | 87 |
| 9) | గోవా | 27 | 27 | 38 | 92 |
| 19) | ఆంధ్రప్రదేశ్ | 7 | 5 | 15 | 27 |
| 22) | తెలంగాణ | 4 | 10 | 11 | 25 |

37th NATIONAL GAMES GET SET GOA 2023

| స్వాతంత్ర్యానికి పూర్వం వేదికలు | | |
|---|---|---|
| 1) | లాహోర్ | 1924 |
| 2) | లాహోర్ | 1926 |
| 3) | లాహోర్ | 1928 |
| 4) | అలహాబాద్ | 1930 |
| 5) | మద్రాస్ | 1932 |
| 6) | న్యూఢిల్లీ | 1934 |
| 7) | లాహోర్ | 1936 |
| 8) | కలకత్తా | 1938 |
| 9) | బొంబాయి | 1940 |
| 10) | పాటియాల | 1942 |
| 11) | లాహోర్ | 1944 |
| 12) | లాహోర్ | 1946 |
| స్వాతంత్ర్యానంతరం | | |
| 13) | లక్నో | 1948 |
| 14) | మద్రాస్ | 1950 |
| 15) | జబల్‌పూర్ | 1952 |
| 16) | ఢిల్లీ | 1954 |
| 17) | పాటియాల | 1956 |
| 18) | కటక్ | 1958 |
| 19) | ఢిల్లీ | 1960 |
| 20) | జబల్‌పూర్ | 1962 |
| 21) | కలకత్తా | 1964 |
| 22) | బెంగళూరు | 1966 |
| 23) | మద్రాస్ | 1968 |
| 24) | కటక్ | 1970 |
| 25) | హైదరాబాద్ | 1979 |
| 26) | ఢిల్లీ | 1985 |
| 27) | కేరళ | 1987 |
| 28) | మహారాష్ట్ర | 1994 |
| 29) | కర్ణాటక | 1997 |
| 30) | మణిపూర్ | 1999 |
| 31) | పంజాబ్ | 2001 |
| 32) | హైదరాబాద్ | 2002 |
| 33) | గువాహటి | 2007 |
| 34) | రాంచీ | 2011 |
| 35) | కేరళ | 2015 |
| 36) | గుజరాత్ | 2022 |
| 37) | గోవా | 2023 |

అనంతారపు కృష్ణయ్య
డైరెక్టర్
శ్రీసాయి కోచింగ్ సెంటర్
కోదాడ
9948750605



# 1.6 లక్షల జాబ్స్ @ టీసీఎస్ ఎన్‌క్యూటీ

**సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారా? కాలేజీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో జాబ్ రాలేదా? రూరల్ ఏరియాలో ఉండి, మంచి ప్లేస్‌మెంట్ కోసం ఎదురు చూస్తున్నారా? అయితే ఆలస్యం ఎందుకు ఇది మీ కోసమే...**

- జాతీయస్థాయిలో టీసీఎస్ నిర్వహించే నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్ (ఎన్‌క్యూటీ) ప్రకటన విడుదలైంది.
- మొదట ఈ టీసీఎస్ ఎన్‌సీక్యూ టెస్ట్ రాయాలి.
- తర్వాత ఈ టెస్ట్ స్కోర్ కార్డ్‌తో లెర్నింగ్ టీసీఎస్ అయాన్‌హబ్ వెబ్‌సైట్‌లో అనేక రకాల జాబ్స్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతోపాటు ఈ స్కోర్‌ను ఉపయోగించుకుని ఉద్యోగావకాశాలు ఇచ్చే ఇతర కార్పొరేట్ వెబ్‌సైట్లలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **మొత్తం ఖాళీలు:** 1.6 లక్షలకు పైగా (ఐటీ, నాన్ ఐటీ డొమైన్)
- **పోస్టులు:** ఐటీ, నాన్ ఐటీ డొమన్ (ఎంట్రీ లెవల్)

**నోట్:** 20+ ఐటీ రోల్స్, 150 + నాన్ ఐటీ రోల్స్ ఉన్నాయి.

- **జీతభత్యాలు:** వార్షిక జీతం 1.6 లక్షల నుంచి 19 లక్షల వరకు
- ఐటీ రోల్స్‌లో– సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, ఫుల్‌స్టాక్ డెవలపర్స్, క్లౌడ్ ఇంజినీర్స్ తదితరాలు
- నాన్ ఐటీ డొమైన్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ అనలిస్ట్, హెచ్‌ఆర్ స్పెషలిస్ట్ తదితరాలు
- **రిక్రూట్ చేసుకునే సంస్థలు:** టీసీఎస్, టాటా ఈఎల్‌ఎక్స్‌ఐ, ఫ్యూచర్ జనరాలి, టీమ్ లీజ్, వేదాంతు, టైటాన్, హెచ్‌డీఎఫ్‌సీ సేల్స్, బైనరీ సిమాంటిక్స్, స్టార్‌టెక్, శుభం, అప్‌గ్రాడ్, డిజిటల్ నిర్వాన్ తదితరాలు
- **అర్హతలు:** 2018–24 మధ్య డిగ్రీ ఉత్తీర్ణులైన వారు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ పరీక్షలు రాయనున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం పనిచేస్తూ, రెండేండ్ల అనుభవం ఉన్న వర్కింగ్ ప్రొఫెషనల్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **ఎంపిక:** నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్ (ఎన్‌క్యూటీ)లో వచ్చిన స్కోర్ ఆధారంగా

**నోట్:** ఎన్‌క్యూటీ స్కోర్‌తో అభ్యర్థికి నచ్చిన కంపెనీలో దరఖాస్తు చేసుకోవాలి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తాయి.

- **వయస్సు:** 17–30 ఏండ్ల మధ్య ఉండాలి.

**నోట్:** ఎన్‌క్యూటీ స్కోర్ రెండేండ్ల వరకు వ్యాలిడిటీ ఉంటుంది.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** నవంబర్ 27
**పరీక్ష తేదీ:** డిసెంబర్ 9
**వెబ్‌సైట్:** https://learning.tcsionhub.in/hub/national-qualifier-test/